పీఠిక.

—:o:—

ఈచిన్ని పొత్తమునకును మిగిలిన తెనుఁగు కబ్బములకును జాలవ్యత్యాసము గలదు. ఈకథ నాయికావియోగాలాపములతోఁ బ్రారంభమై నాయికానాయకుల పరస్పర సంయోగముతో విరమించుచున్నది. లలిత కథానాయిక. సత్యవర్ధనుఁడు నాయకుఁడు. నాయిక యొక రాచపడఁతుక. నాయకుఁడొక విద్యాప్రవీణుఁడు. వీర లిరువురు నొండొరులం బ్రేమించి పరిణయంబాడఁ గృతనిశ్చయులైరి; కాని కళ్యాణముమాత్రము జరిగినదికాదు. ఇట్లు కొంత కాలము గడచుటచే, సత్యవర్ధనుఁడును లలితామనోభినివేశ మెఱుంగ ననువుపడమి, నిరాశఁజెంది, వియోగాతురుఁడై, ప్రవాసమున కేగెను. లలితయు మనస్ఫూర్తిగ వలచినసత్యవర్ధనుందక్క యొండొకనిఁ బెండ్లియాడఁజాలక, మనోహరాన్వేషచిత్తయై, స్వగృహసుహృదాప్తబృందంబులఁ బెగనాడి, వనులజాడలఁబోయెను. కన్యాజనసౌశీల్యమును గాపాడుకొను తలంపున నీయమ తనసంచారసమయమందు పురుషవేషము ధరించెను. వనులం ద్రిమ్మరుచు, వియోగశోకంబునం దవిలి, దారిఁదప్పి యొకన్యాయమణి విలపించుటయు, నాచేరువ నున్న తాపసి సాదరంబున నాతిథ్యమొసఁగుటయు, మనోహరు కలల

ప్రస్తావనావశంబున నొండొరులం దెలిసికొనుటయుఁ గథావశేష పూర్వములుగ నిందువర్ణింపఁబడినవి.

ఈకథయందలి ప్రాముఖ్యాంశము లొక హూణక[illegible] పుస్తకమునుండి గైకొనఁబడినవి. ఐనను జాలవఱకిందు స్వకల్పితము లెసంతరింపఁబడినవి. పురుషవేషధారిణి యగు నాయికకు బుంలింగవ్యవస్థలే వాడితిని.

ఇదియె నారచనాప్రయత్నమునఁ బ్రాథమిక మగుట భాషాభిమానులెల్ల రిందలి దోషములకు నన్ను మన్నింపఁ బ్రార్థితులు.

ఇట్లు

సుధీవిధేయుఁడు,

రాయప్రోలు సుబ్బారావు.

ఓం

లలిత

ఉ. ఓ సుగుణాలవాల! కరు
ణోదధిపూర్ణశశాంక! చంద్రికా!
హాసవికాస! భాసురశు
భాంగ! కళాలసితాస్య! సంతతో
ల్లాస! నవీనయౌవనవి
లాస! తుషారవినిర్మలాత్మ! యో
హో! సఖ! నన్ను వీడఁ దగు
నా? యగునా? సుగుణాళికిఁగతులే? 1

చ. నిను విడనాఁడి యొంటి మెయి
నిల్వఁగ లేక, భవద్వియోగ సం
జనితవిషాదవేదనల
సైపఁగఁజాలకఁ, జిత్తమూరటన్
గనమి విరాళిఁదూలి; నినుఁ
గాంచు సముంచితకౌతుకాప్తి, ని
వ్వని కరుదెంచితిన్ స్వజన
వారము దూరము గాఁగ నెచ్చెలీ! 2

ఉ. నాటిన గాఢమోహమున
నాల్గుదినంబులనుండి యీమనోహరా
గ్రాటవిలోనఁ ద్రిమ్మరితి
నంతములేని నదీనదంబులన్
దాఁటితి, నందునందు భయ
దస్థితిఁ గాలిడరానితావులం
దోటమిలేకయే తిరుగ
నొప్పితి ముప్పిరిఁగొన్న ప్రేముడిన్. 3

ఉ. తాలిమిఁదూలి, కన్నతలిఁ
దండ్రుల వీడి, వియోగవేదనన్
దేలి, హితాహితంబులఁ గ
ణింపక, పూవిలుకానికాఁకలన్
సోలి, వచింపఁజాలనిమ
నోభరమున్ భరియించి మోయఁగాఁ
జాలక, నిందువచ్చితిని
జాల మికేలర! యేలరా! చెలీ! 4

ఉ. హారము భారమై వనవి
హారసుమాపచయప్రమోదితా
చారము దూరమై మధుర
సాయనరుచ్యపదార్థకల్పితా,

హారము కారమై ననహి
మాంబుకదంబిత చందనాద్యలరె?
కారము నైరమై వెతల
గాసిలితిన్ నినుఁబాసి నెచ్చెలీ! ౫

గీ. చెలిమి నినుఁగాంచి, మన్నించి, పలుకరించి,
మించి, హర్షాబ్ధి నోలలాడించు భాగ్య
మున్నదో? - దో? మునుముందు సన్నుతాంగ!
ధైర్యమా! చెన్నమాసె, మధ్యాహ్నమయ్యె. ౬

ఉ. ఎడనెడఁ బాఱుచుండు సెల
యేఱుల వెచ్చనినీరుఁ ద్రావుచున్
బాడమిన కందమూలముల
భోజనవేళల నారగించుచున్,
గడయు మొదల్ గనంబడని
గానసభూమిఁ జరింతు నొంటినై
జడియక, దైన్య మొందక, న
సాధ్య మటంచుఁ దలంప కెంతయున్. ౭

ఉ. నడుమఁగఁబాల నింక, వద
నమ్మునఁ గ్రమ్మెను జెమ్మటల్, నినుం
బొడఁగనమిన్ మనంబుధృతిఁ
బూనకఁ జంచల మయ్యెఁ, గన్నులన్

ఉ. నాటిన గాఢనవ్యవారికణ
జాలము జాల్కొనె; నిద్రలేమిచేఁ
గాత్రకళ; సంతసం బెడలె,
వ్రచ్చువిషాదము మేదురంబుగాన్. 8
ఉ. నాలుక యెండెడున్, మనము
నన్ ధృతితూలెడు, ముందువోవఁగాఁ
గాలుఁ గదల్పఁజాల, వడఁ
కన్ దొడఁగెన్ దను వెల్లఁ ద్రాగ నీ
ళ్లా! లభియింప విందు, బల
మా! గతమయ్యెను, గంటనశ్రులా!
కాలువ గట్టుసాఁగె, రవి
కాంతుల కెంతయుఁ జిక్కి స్రుక్కుటన్. 9
క. చివురుల కెనయగు నడుగులఁ
జివికినములు గ్రుచ్చుకొన్నఁ జివ్వనఁ బ్రాణం
బవిసెడు దిక్కరి సొక్కితి
శివశివ! భర మయ్యె బాధ చింతావశమై. 10
క. ఫలములుగానీ, చల్ల ని
జలములుగానీ, దొరకు టసాధ్యం బీదు
స్థలమున నాఁకలిదప్పులఁ
దొలఁగించెడు మార్గ మెయ్యదో? చెలికాఁడా! 11

ధవళరుచిరాన్నఘృతసారదధులు లేక
నిలువ నగుఁగాని, నిమిషంబు నిలువ ఁదరమె
త్రాఁగ రెడు నిర్మలోదకము లేక?
ప్రాణినై జంబు లతివిచిత్రములు గావె? 12

క. తలిఁదండ్రుల విడనాడితిఁ
జెలులను ద్యజియించితిని, సుశీలుఁడ వగునీ
చెలిమిని నాసించితి న
న్నలమటఁ గగ్గంబుసేయ నగునే నీకున్. 13

చ. తుదయు మొదల్ గనుంగొనఁగఁ
దోఁచనియీచటులోగ్రభూమినిన్
వెదకుచు నెంతదాక యిటు
నేఁ జరియింతు, గజేంద్రగామినీ
మదన! వసంత సారసుకు
మారశరీర! వియోగదుర్వ్యథా
విదళితధీరమానసల
వేచుట లెక్కడిన్యాయ? మక్కటా! 14

క. అనివగచుచు నొక తెరువరి
యొనసిన మార్గప్రయాస మెడలఁగ నాచెం
తను బొల్చు చెట్లనీడకుఁ
జని కనుఁగొనె నచట నొక్క జలజాకరమున్. 15

కం. కని చెఱువరి యాకొలఁకునఁ
దనివోవఁగఁ శీతజలముఁ ద్రావి శ్రమం బె
ల్లనుదూలి, సేదఁ దేఱినఁ
దనలో నీకీర్తిఁ జొచ్చెఁ దలపోఁతలకున్. 16

ఉ. తేనియసోనయో? చెఱకుఁ
దేటరసాయనమో? సుధారసాం
భోనిధిసారమో? తుహిన
భూధరసంజనితాంబువారమో?
జా నగు గోస్తనీఫలర
సంబో? వియల్లహరీజలంబో? యా
రా! నలినాకరాంబుకణ
రాశిరుచుల్ బహుభంగు లెంచఁగన్. 17

ఉ. పాంథకుమారుఁ డిట్లు మృదు
వాక్యసుధారసపూర్తి మత్తపు
ష్పంధయచుంబితాంబురుహ
షండ మృణాళ మరాళపాళి సం
బంధముఁ బ్రస్తుతించి, యొక
మావిసమీపముఁ జేరి పద్మినీ
బాంధవు వేఁడి వెల్గులకుఁ
బాల్పడకుండఁగ నుండె నంతలోన్. 8

ర. వలచిన సంగడీఁ డొకఁడు
వంచితలాంఛనుఁడై త్యజింపఁగాఁ
దలరుచుఁ, దద్వియోగపరి
తాపభరాపహరార్థమొంటిఁ బె,
న్నలత వనంబుఁ యుడి
యాసలగాసిలు పాంథుఁజూచి శాం
తిలెనన భానుఁ డప్డు లవ
దీధితి నొప్పెను బశ్చిమాద్రిపై. 19

బాలరసాలపల్లవని
భం బగుకాంతలయంఘ్రియుగ్మలా
క్షాలితలాక్షరక్తిమ వి
కాసికనవ్వి, రతాంతపూర్వతాం
బూలలసారుణాధరల
మానినిగారవుఁగావిచాయలన్
మేలము లాఁడె వృద్ధనళి
నీరసుణారుణకాంతు లయ్యెడన్. 20

ముకుళించెను నెత్తమ్ములు,
వికసించెను మేలికల్వవిరు లెల్లెడలన్
వికలతఁ గనియె రథాంగము
వకవక నగియెను జకోరపాళియు నంతన్. 21

చ. చెలఁగి కులాయకూలములఁ
జేరఁగఁబాఱె శకుంతసంతతుల్
కొలఁకులఁ దమ్మికొమ్మలను
గూడి వయాళి యొనర్చు చున్న తేం
ట్లల జడిలేచి పోయెను జ
లాంజలులై జడదారు లెల్ల సో
నలకడ సాంధ్యకృత్యము లొ
నర్చిరి సాంధ్య పవిత్రగాత్రులై. 22

గీ. జగ మనెడుచిత్రనాటకశాలయందు
నస్తమితుఁడై నతరణియనంతరంబ
భరముసూచింపఁ దించునీల్తెర యనంగ
నంధకారంబు దెసలందు నలముకొనియె. 23

ఉ. అంబరకంబుకంఠికఁచ
మందు ధరించిన కుందపుష్పబృం
దంబనఁ బద్మినీరమణి
నాయకుఁబాసి వియోగతాప భా
రంబునఁ గంఠమౌక్తిక వి
రాజితహారముఁ ద్రెంచి చల్లుము
త్తెంబు లనంగ మిల్కుమను
దీధితి నొప్పెను తార లయ్యెడన్. 24

అత్తఱిఁ బాంధసూతియు, మ
హాటవిఁ గ్రమ్మినయంధకార మం
దెత్తెరువుం గనుంగొనక,
హెచ్చినశోకమహాబ్ధి మగ్నుఁడై
పొత్తున సంచరించు పెను
భూతములం గని భీతచిత్తుఁడై
తత్తర మొంది, పాఱి దవు
దావుల నిల్చి వచించె నిట్టులన్. 25

ఓవనవాస! తోవఁగన
నోపక యీనిశి దారిఁ దప్పితిన్
జీవతొలంగె, నెమ్మది కృ
శించికలంగెఁ, జెలంగె గాఢచిం
తావిధి, దిక్కుమాలి నడ
యాడెదు నాకు శరణ్య మేది? శో
కావహభారదైన్యమగుఁ
గాక, కటా! విధియిట్టులుండునే? 26

ఎంతనిశోకించెద? నిం
కెంతని విలపించెద? నిటు లెంతని మదిలోఁ
జింతించెదఁ? గృశియించెద
నెంతని యీదుఃఖవార్ధి నీఁదుదు నార్తిన్? 27

ఉ. ప్రాణము లెంత యో! యెడఁ
బాయఁగఁజాలవు నాదు దేహమున్
బ్రాణసమానమైన సహ
వాసుని నెయ్యముఁబాసి దైవని
ర్మాణవిధిన్ వెతల్ కని భ
రంపడి గాసిలునామనంబు పా
షాణమొ? వజ్రమో? యెఱుఁగఁ
జాలను వ్రీలకయుండనింతకున్. 28

చ. ఒడలు పతంగబింబకిర
ణోగ్రనితాంతదవానలంబునన్
బడి కడు డస్సె; దీర్ఘగమ
నశ్రమ వేసట లావహిల్లె, బి
ట్టడలఁగ నయ్యె; నియ్యడవి
యందున నెందును దిక్కుఁగాన కే
ర్పడియెను నాదు దైన్యమె శ
రణ్యముగాఁగ, ననుంగునెచ్చెలీ! 29

ఉ. ఆరనికూరిమిన్ మనము
నందు వరించితి నేమనోహరా
కారుని వానిఁబాపి, కడఁ
గానని దుఃఖముఁ గాంచినావె! నేఁ

గోరినకోర్కె లెల్లఁదుది
గొంతెమకోరిక లయ్యెనే? కటా!
ఘోరవనాంతమందు వగఁ
గూరిశిక్షింపఁగవ్రాసితే? విధీ? 30

కం. పాడియటయ్య! నెయ్యు నెడఁ
బాపి మహాటవిలోన నిట్టుల
ల్లాడు మటంచు వ్రాయ, నద
యాత్మ! పిశాచివె? యాడుఁదోడునన్
గూడి జనింపవే? పగలు
గూరుపనాయమె, తోడునీడఁగాఁ
గూడి చరించుజంటలకు
ఘోరముగా నిటు పాపపున్ విధీ! 31

క. చూడఁగదోయి? నన్నుఁ బటు
శోకరసాంబుధి మున్గకుండ నా
జాడకు రాఁగదోయి? కడుఁ
జయ్యన నెయ్య మెలర్పఁ బ్రీతిమా
టాడఁగదోయి? నీయడవి
యందు మహాపదఁ జెందకుండఁగా
పాడఁగదోయి? నెచ్చెలి! య
పారకృపాపరచిత్తవృత్తివై. 32

గీ. ఆటవికులార! నాయన్నలార! వినరె
బాటఁ దప్పితి నే నొక్కపాంథసుతుఁడ,
నడవి నడయాడి, బడలితి నడలె నొడలు
నన్ను రక్షింపరయ్య! యీనడిమి రేయి. 33

గీ. ఓదయాశీలురార! యోయోగులార!
యోతపోధనులార! యోపూతచరితు
లార! యోఘనులార! యోధీరులార!
వేఁడెదను మిమ్ము, నన్ను గాపాడరయ్య. 34

గీ. ఓసుగుణశాలులార! నే నొక్కపాంథ
బాలుఁడను, కాలవశమున బాటఁదప్పి
తిరిగిద్రిమ్మరి వేసట నుఱిలి దఱిలి
దిక్కుమాలినకతనఁ బ్రార్థింతు మిమ్ము. 35

గీ. అక్కటా! యొంటిఁ జిక్కి నట్టడవియందు
వెతలఁ గృశియించునొకపాంథసుతుని కింత
సాయ మిడి యాదరించెడుసదయు లెవరు?
లేరె, యొకరైన నీవనాగారమందు? 36

చ. అనితలపోయుపాంథుబహు
ళార్త విలాపము నాలకించి, చెం
తనె నివసించు చుండు నొక
తాపసి నెమ్మది నీఁజుగాఁగ ని

ట్లనియెఁ, గుమార! యూరకె భ
యంపడఁబోకుము, రాత్రివేళ ని
ర్జన మగునీవనస్థలప్ర
చార మపాయ మటంచు నెంచవో? 37

ఉ. ఈనిశియందు నిందుఁ జరి
యించెడు దయ్యపుమూఁకఁ గాంచి లో
దీనతఁ జెందఁబోకుము! ధృ
తిన్ వహియింపు, మధైర్యవర్తనన్
మానుము, చిక్కఁబట్టుము స
మస్తసుఖావహమౌ వివేకమున్
బూనిక డాయవచ్చు, వెను
భూతములన్ బెడఁద్రోలు మెంతయున్. 38

ఉ. రాతిరి యొంటిపాటున న
రణ్యమునన్ దరిఁగాన నంచు దుః
ఖాతిశయాబ్ధి మున్గి బహు
ళార్తిఁ గృశింపకు మయ్య! బేలవై
భీతి వహించి కుందఁ దగ
వే? సహజంబులు గావె కష్టముల్
భూతలమందుఁ బ్రాణులకు
భూరిసుఖంబుల యట్ల బాలకా! 39

ఉ. ఈవనసీమలోన నిర
వేదియు లే దని ధైర్య మెది శో
కావిలచిత్తతన్ వెతల
నందకు, మార్గముఁ దప్పి, యుండఁగాఁ
దావులు లేని పాంథులకు
దగ్గర నొప్పెడుసాధు వైన నా
తీవెల చిన్నియిల్లు చను
దేరుము ప్రీతి వసింప నయ్యెడిన్. 40

ఉ. కావున నోకుమార! దరిఁ
గాన నటంచుఁ గృశింపఁ బోకు, దీ
నావనుఁడై పరాత్పరుఁ డ
నారతముల్ వెతలొందువారలన్
గావఁగ నుండ నీకు భయ
కారణ మేటికి? నన్ను డాసి నా
దీవన లందె, నాయొసఁగు
తీయనిపండ్లు భుజింపు మోనిశిన్. 41

ఉ. సందియ మొందఁబోకుము ని
శాచరుఁడైన పిశాచి నంచు నీ
యందలి ప్రత్యయమ్మలర నాదు
మొప్పఁగఁ బిల్చునారఁడ నీ

ఉ. భూతదయాపరక్తఁ బరి
భూతప్రశాంతమనఃప్రవృత్తి, నీ
రీతి వసింతు, తాపసవ
రేణ్యులపోలిక, జీవకోటి యం
దేతఱి నైనభేదము నొ
కింత గణింపక, నిచ్చలున్ మృగ
వ్రాతముతోడఁ గూడి యెడఁ
బాయనిచెల్మి వసింతు నియ్యెడన్. 45

క. చెలిమిని జెంతఁ జరించెడు
చిలుకల కోవెలలపొత్తు చిత్త మెలర్పన్
గలసి సతంబును బసిబి
డ్డల గతిఁ జరియించు లేళ్ళ లాలింపు దిటన్. 46

చ. అని తనుబిల్చు సంయమిశ
శాంకుని సారకృపార్ద్రవాక్యముల్
విని, హృదయాంబుజాతమున
భీతియు లజ్జయు నొక్కపెట్టునన్
బెనఁగొన మిన్నకుండె, సతి
విస్మితుఁడై పథికుండు ముందునన్
వెనుకకుఁ బోవు నుయ్యెలన
వింతగఁ జిత్తము తత్తరింపఁగన్. 47

ఉ. ఇవ్విపినాంతరంబున వ
సించుచు నాకభయం బొసంగు నీ
వెవ్వఁడవో! యేమిసేయ మది
నెంచిన వాఁడో! యెఱుంగఁ జాలఁ దా!
నెవ్విధి వ్రాసినాఁడో విధి,
యెయ్యదియో గతి,! యెట్టికష్టముల్
నివ్వటిలంగ నున్నవొ! వ
సిస్థలినంచుఁదలఁచుఁబాఁధుఁడున్ 48

ఉ. పోవఁ గడంగు ముందునకుఁ
బోవఁగ నీయదు సంశయంబు, ,,నన్
బ్రోవఁగ లేఁడె యిన్ని జగ
ముల్ భరియించెడు దైవ" మంచుఁ దా
భావమునం దలంచు, ,,యతి
పాదములం బడి సత్కృపారతిన్,
గావు మటంచు వేఁడను
గాక" యటంచును నెంచుఁ బాంథుఁడున్. 49

ఉ. ఎయ్యదియుక్తమో, మఱి యిఁ
కెయ్యది యుక్తముఁగాదొ, సంగతం
బెయ్యదియో, యసంగతము
నెయ్యదియో యని సంశయంబునం

మమ్మొల లూగుచుండె నిలు
పాపక పాంథుని చిత్తవృత్తి సం
దియ్యవ క్షేవిధానము లో
కింత నెఱుంగు తెఱుంగు కయ్యెడన్. 50

ఉ. “పోయెదఁ గాక మానిపరు
ముంగిటఁ గంచుఁ గదంగు “నొంటివి
చేయుని లాత్రిపూరుషు
దఱ్ఱున్ నసియింపగ భాన్య పూాన నా
కీయటివి ప్రదేశమున నే
టికి స్థియతి దాపరించె పో
నాయెనె యింత కైన మొద
లారి మనేయువిపచ్చుయుం”బనున్. 51

క. ఈపగిదిఁ గొంత నే బట
నాపాంథుఁడు సందియమున నతు నిటుఁ జనకే
ప్రాపుగన కెట్టి కేలను
నాపని మనమునఁ జెంద్రి పాలి కటఁగెఁ గదంకన్. 52

క. దరి నెను బ్రహ్మాయనము ని
ద్దుర వదలుఁడు, మేలుకొనుఁడు, తొలగెను నిశియుం
చనసి మొఱ్ఱించెనో యన
మొఱ నెను కుక్కుటనినాద ములు దిశలందున్. 53

చ. తొలఁగె రథాంగదంపతుల
దుస్సహగాఢవియోగవేదనల్
చెలఁగె దిశాంతమందుఁ
దవళీకృతధాత్రీధరాచ్ఛసూచనల్
కలఁగెఁ దమఃప్రభావములు
కాలవికారవిధాయకంబులై
మలఁగె సుగంధబంధురస
మందకుమారసమీరవారముల్. 54

ఉ. తెలతెల వాఱుచుండెనని
తెల్పెడి చాయ శుకీపికావళుల్
కలకల మంచుఁ గూసెఁ బాద
లన్ నిమిరించిన లేచ్చి లేచి వి
చ్చలవిడిఁ జేతపచ్చికల
చాయలకేగె, సమస్తజీవముల్
తెలివి వహించె దుస్తమస
దీధితి తత్త్వతలన్ గ్రహింపఁగన్. 55

క. వెలుఁగుల రేని గన్గొని
మెలఁగుచు నినినెల్ల సుమతమితశ్రీమమై
యలసి నిమిరించెనాఁ గనుఁ
గొలఁకుల నశ్రుమాన్ప నించెఁ గుముదిని యంతన్. 56

కం. సలలితపత్త్రంబులపై
నలరెడునీహారబిందు లటఁ దలపించెన్
జెలితముకుఁజెక్కుటలఁబయి
విలసిలునూత్నశ్రమాంబువితతులు వ్రాలెన్. 57

చం. సిదచిద లాడు తేనియలఁ
జిప్పిలు కమ్మని యిప్పపువ్వులన్
గదసి తదాసవంబుఁ దమిఁ
గానకఁ ద్రావి, హాసించి, కైపునన్
జూదలి శరీరముల్ మఱచి,
ఘోర్ఘొదు ఫోఁక లెఱుంగ లేకస
మ్మదమునఁ ద్రిమ్మరెన్ గడఁగి
మాధుకరీవ్రజ ముప్పు డవ్వనిన్. 58

[illegible]. తెల్లనిజాజిమల్లెనునుఁ
దీవెల నల్లెడ నల్లిబిల్లిగా
నల్లిన పూవుపందిళుల
యందున మంచుమరందబిందువుల్
జల్లున రాల తుమ్మెదకొ
లంబు పరుంగిడ సాఁగె నానతో
నల్లన విచ్చు పద్మముకు
శాంతరతల్పములోలి పీడుచున్. 59

. నూతనకేతకీదళాను
            నోహారకుట్మలగర్భితాంకురం
జాతతతి విచ్చు చుండుట త
            దాగమసౌరభ సారసంగ్రహో
ద్యాతకిశో రగంధవహా
            మారడివెట్టఁగ మోసలెత్తు నా
శాతతిఁబోవఁ జూచు నళి
            సంతతు లెంతయు వింతవింతగన్. 60

. అంతటఁ గనంగ నయ్యె నుష్ణాంశుబాల
కిరణతరుణాతపంబులు కింశుకప్ర
వాళకాంతుల నిరసించి ప్రాగ్దిశాకృ
శోదరీపాణిపల్లవ శోభ లనఁగ. 61

చ. ఆసమయంబునందుఁ గను
            లారఁ గనుంగొనెఁ బాంథసూతి ద
ర్భాసనదండకాండ భర
            ణాభరణున్ నవమన్మథాంగునిన్
భాసురమంగళాస్యు నెం
            ప్రాయపుఁ జిన్నెల వాని నూత్నస
న్న్యాసపరిగ్రహాంకురరస
            మాదరణీయుని సాధుగేయునిన్ 62

క. కనుఁగొని నెమ్మది సంశయ
మును విస్మయమును జనింప మునివరు చాయన్
వనిని సనఁ జూచిచూచి, య
వనతముఖుఁ డయి తలపోసె భావము నందున్. 63

ఉ. ప్రాయము లేఁతజవ్వనము,
భావభవున్ దులకించు రూపమున్,
గాయము పుష్పకోమలని
కాయము, రాజిత సౌకుమార్యసం
ధాయకుఁ డైనసీయతివి
ధానము చింతయుఁ జోద్య మయ్యెనం
చా యెడ బాటసారి హృద
యాంతరమందుఁ దలంచుచుండఁగన్. 64

చ. తనదరిఁ జేరి భీతిలుచు
దవ్వుల నిల్చిన పాంథబాలునిన్
గనుఁగొని, సాదరంబునఁ బ్రి
కాశితహాసవికాసుఁడౌచు నా
మునివరుఁ డిట్లు పల్కె పగఁ
బొందకు, కుందఁగ నేల? నీకు నా
య ఘుఁడు సంశ్రితావనుఁ డ
నంతుఁ డతీంద్రియుఁ డుండనారయన్.

ఏచినసంశయాహులవి
హీనమనోభినివేశవృత్తిఁ గా
లోచితకార్యముల్ సలుప
వ్రాయి కుమారక! యిందువచ్చి స్నా
నాచరణాది సత్క్రియలుచ
యంబు లొనర్చెద నేనుబోయి సం
కోచము నందబోకు సమ
కూడును నీదు మనోరథంబులున్. 66

. అని సాంధుని కథయం బిడి,
జని నాయతిపుంగవుఁడు సమయాతురుఁడై
మొనసినవిస్మయమున ని
ర్జనముగు పొదరింటు బాటసారి వసింపన్. 67

. పర్ణశాలను నిలచిన బాటసారి
మహాని రూపంబునకు ననుమాన మొందు
సాధువర్తన దలఁచి విస్మయముఁ జెందు
నిముసమున కొక్క గతి మతి నిశ్చయించు. 68

సీ. చిగురుటాకుఁ దొగమేసి పొగరెక్కి నగదెక్కి
కిలకిలఁ గూయుకోవెలలనరయుఁ
బలు మేలి ఫలజాలములమెక్కి తరులెక్కి
పకపక నవ్వుశారికలఁ జూచు

మధురగీతంబుల మధుబిందువులుజిల్కఁ
గలకలఁ బాడు చిల్కలనుగాంచు
నశీప్రాపు మడుల మునడబెడం గడరంగ
పరిమదం బిసకోదమనెమళులఁగను
గీ. గాంతశశికాంత సోపానకలితదళిత
సారసరసాంతరవిహారసమదరాజ
హంసహంసీమృదుస్వన మాలకించు
హర్ష మొదవించుఁ దద్వనాభ్యంతరమున 69
సీ. జడదారిరాయ లెల్లెడ దేవపూజకై
కోసిన దర్భలఁ గొఱుకునవియు
సగముమేసిన కుశాంచలము లల్లన రాలఁ
బచ్చని బయళులఁ బాఱునవియు,
దుగ్ధంబులాను లేఁదూడలై నాకుచు,
దిక్కు లీక్షించుచుఁ దిరుగునవియు
నణుమాత్ర శబ్దంబు నాలించి జడిసి యం
తట చంగు చంగున దాటునవియు
గీ. జంట లెడఁబాయఁ జాలక సహజప్రాకృత
భవపరస్పరస్నేహంబు బయలు పడఁగఁ
గలసి చరియించునాకురంగములపొత్తుఁ
గనులతమిఁదీర పాంథుఁడు గాంచుచుండె. 70

ఇంతలోఁ గాల్యకృత్యము లెల్లఁదీర్చి
మరలిచనుదెంచె నామౌని వరుఁడు కంద
మూలఫలములుగొన్ని చేఁబూని యల్ల
పాంథకుమరునియలసటఁ బాపనెంచి. 71

నిశిఁ గృశించిన యాపాంథుఁగుశల మడిగి,
యతని హృద్గతశోకసూచితనితాంత
ముఖవిలాసంబుఁ గనుఁగొని మునిశశాంకుఁ
డెదను గనికర మిగురెత్త నిట్టు లనియె. 72

ఓయికుమారపాంథ! తగ
వౌనె? వగఁగూరి కృశింప నింత లేఁ
బ్రాయపుచిన్నవాఁడవు; దు
రాసదమైనవనీవిహారమున్
జేయఁగసాహసింప నగునే?
తలిదండ్రులవీడి యొంటిరా
న్యాయమె? నెయ్యురైన యుచి
తానుచితంబు లెఱుంగఁ బల్కరో! 73

నీసుకుమారరూపరమ
ణీయతఁగాంచిన, సాహసంబునన్
జేసిన కార్యమెంచిన, జ
నించెడు నద్భుతవిస్మయంబు; లు

ల్లాసము నేది దుఃఖవిధు
లనఁగనె దంచుఁ దదీయ చిహ్నానం
వాసిత మైననీముఖవి
భావము చెప్పక చెప్పెడుఁగా సువిరా! 74

చ. కలసి మెలంగుచున్న చెలి
కాంతెవ్వరైనను నీడ నాడిరో!
యలసి వియోగదుఃఖముల
నానఁగ నెవ్వతె యైనకామినీ
తిలకము మోసగించెనో! ×
తించిరో నీతలిదండ్రు? లిల్లువా
కిలి హరియించి దాయలు స
కిల్బిషులైవని కేఁగఁబంపిరో! 75

గీ చెలిమియనఁ ,,బేరె''సుమ్మి! కేవలముమాయ,
ఛాయ వడువున ధనికులఁ బాయ కుండు
దుర్భ్రమనుదార్చి, వలపునిద్దురకులాగు
లాలిపాటవిధంబున జోలఁబుచ్చి. 76

చ. తెలియఁగఁజాల నీవిధముఁ
దెల్లముగా వినుపింపుమయ్య! నీ
కలితవిషాదసంగతికిఁ
గారణమెయ్యదో చింత లెవ్వరా

తెలియక నిత్యసంతసవిధిన్
జరియింపఁగనైన ప్రాయమం
దలఘువియోగవృత్తి నడ
యాడెదురాగ విరక్తుఁడో యనన్. 77

పాటవమెల్ల సన్నగిలఁ
బ్రాయపుఁగాయము పెక్కుబాములన్
గాటపుముప్పుఁ గాంచ, దరిఁ
గానక సర్వమురోసి, వేసటన్
గాటికిఁగాళ్ళు సాచుసుఖ
గర్హితజీవను బోలె, నిట్టులీ
వేటికి లోకసంసరణ
మెల్లను వీడితివోయి? పుత్రికా! 78

సారసంసారసౌఖ్యముల్ చూఱవిడచి
యడవుల వసింపఁ గలదె యావంత ఫలము?
పిన్ననాటసుఖంబులు విడువ నగునె?
సర్వసంగపరిత్యాగశాలి వోలె. 79

చెలుతదనంబునందె నన
సీమల కేగుచుటంచు నెవ్వరేఁ
వెళ[illegible]? [illegible]క నీకె కుతు
కం బుదయించినె కానకేగ? నా

తురమతి నొంటిఁబోవఁ బెడ
త్రోవలఁబట్టెనె నీదుబుద్ధి? యే
వెఱవున వచ్చితోయి? యట
పీస్థలికిన్ భయ మేదిబాలకా! 80

ఉ. వాడినమల్లెతీవెగతి
భాసిలు నీదుతనూవిలాసమున్
జూడగ జాలిపుట్టెడుప్రి;
సూనవినూతనమార్దవంబు నూ
టాడెడునీదుసోయగము
నాయయనచ్చెరువయ్యె నింక మా
మోడకనీర్థ దెలుపు
మోయి? కుమారక! సత్వరంబుగన్.

ఉ. ఏయమగర్భ మందు జని
యించితి నోములపంటగాఁగ? నీ
కేయదిమాతృభూమి కొల
మెయ్యది యెయ్యదికార్యమయ్య? ముం
దేయెడ కేగ దోయి? వచి
యింపుము నీదు తెలుంగు నంతయున్
నీయెడస్నేహభావము జ
నించుటఁ బల్కితినుమ్మి! యీగతిన్. 82

... సహచరులఁ బాసి, యొంటి స్వస్థలము వీడి,
దూరభూములఁ దిరుగు కిశోరహరిణి
కరణి, నీదుర్గపుస్థలిఁ గలయఁదిరిగి
రెదవు, బాలకా! యెచటి కేగెదవు? చెపుమ? 83

క. నలిగిననలినము గతి శో
భలు దూలి హసించునీదువదనము, కడునాఁ
కలిడవ్వుల బోలెను, బి
ట్టలసితి విందందుఁ దిరిగి యడవులలోనన్. 84

క. కావున నీచరితంబును
వే వివరింపుము, మదీయవిస్మయశంకా
భావితభావము సుస్థితి
నీవెఱపును బాపఁ గలదు నెయ్యమున సఖా! 85

చ. అనితుహినాంబుంతలస
మార్ద్రవచోవిధిఁ బల్కరించు నా
మునివరుశాంతసూక్తులను
ముచ్చటఁ దీరఁగ నాలకించి వం
చినమొగ మెత్తఁ డయ్యెఁ గుల
లవయోవిభవానురాగముల్
వెనఁగొన నిల్చు ముగ్ధలవ
లీసుకుమారి యనంగఁ బాంథుఁడుణ్. 8

గీ. దారిఁ దప్పినయాపాంథతనయు నచట
ముని సుధాపరిపూక్తులు గాని ముదము నింపు
సమదశుకపికమధుకరనాదములు గాని
యనునయింపఁగ లేదయ్యె నపుడొకింత. 87

ఉ. భ్రాంతి మొగంబు వాంచి యని
వారితభారవిషాదవేదనా
క్రాంతమనస్కుఁడై సొగసుఁ
గన్నుల నశ్రుజలంబు లూర నా
వంతయు నూరడిల్లక మ
హావిపదబ్ధినిమగ్నుఁడైన శో
కాంతుఁడు వ్రాలె నాయడవి
యందునదుఃఖలసాఁగెఁ బాంథుఁడున్

గీ. సాంద్రచంద్రోత్సవంబునఁ జంద్రకాంత
మణుల వెడలెడు విమలాంబుకణము లట్టులఁ
బాంథకుమరుని కనుఁగొనపజ్జవదలి
పొరిఁబొరిం బాష్పబిందువు లురలఁదొడఁగె. 9

క. అదిగని యతివరుఁడును నె
మ్మది నెయ్యముకొనలుసాఁగ మధుమధురోక్తిన్
విదళితధైర్య విషాదా
స్పదుఁ బాంథుఁబ్రసన్నుఁ జేయసమకట్టియునన్

ఉ. కన్నులనీరు కాలువలు
గట్టఁగఁగట్టుడిఘంతబన్నముల్
వన్నె నటంచు లోవగవఁ
బాడియటయ్య సుఖంబుఁగష్టమున్
వెన్నెలఁచీకటుల్ బలెనె
వీడక నొక్కటి వెన్క నొక్కటై
కన్నన వచ్చుచుండు వగఁ
గాంచఁగ నానాకో! యింతమాత్రకుఁ. 91

చ. ధరణిగ తాంతరాచరిత
దారుణకర్మఫలంబులూరకే
విరమిలునొక్కొ, తారనుభ
వింపక యెప్పుడో! యేవిధాననో!
తరమెయొకో కర్మబద్ధుఁడయి
ధారుణి ద్రిమ్మరు వికిన్ నిరం
తరము సుఖింప లేక సత
తంబునుగష్టముఁజెంద బాలకా 92

... కలిమియును, లేమియును, ... కాల ముండఁ
బోవునవి గావు, వానికై ...బోకు
కాలకర్మవిపాకముల్ గడపఁదరమె?
కడచి బ్రదిన వారలుగలరెపుడమి?

మ. అని శాంతోక్తుల నూఱడించు మునివా
క్యశ్రేణి నాలింపుచున్
గనులన్ బుట్టి కపోలముల్ తడుపు నా
కన్నీరు మున్నీరుగా
నెనయన్ బయ్యెట నద్దుచుండెఁ బథికుం
డెవ్వారి కేనిన్ మనో
భినివేశంబులు దాచనౌనె ప్రకృతా
విర్భూతి భేదించినన్ 94

క. కనుఁగవ కావిఁ గొనంగను
వనటన్ గృశియించి దరలుపాంథుండును నా
య్యన నెట్టకేల కాముని
యనుపమవాక్యోపశమితసార్తుండగుచున్ 95

క. తనకథ నంతయు నీవిధి
వినిపింపఁ దొడంగె బహుళవిస్మయహర్షా
వనుఁడై యతితల్లజుఁ డును
మనమున నలరంగ మందమందమృదూక్తిన్ 96

ఉ. ఓయనఘావతంస! దయ
యుంచి ననుంగరుణింపుమయ్య! నేఁ
జేయఁగరానికార్యమును
జేసితి నంచును దూరకయ్య! లేఁ

బాల్యమునందె దుఃఖసం
భాగుఁడనై కడలేనిముప్పులన్
మోయఁగ నోచియుంటిఁ దర
మో గణియింపఁగఁ గర్మదుర్విధుల్. 97

క. పాపముఁగట్టుకొంటి, నొక
పాంథకుమారుఁడ నంచుఁజెప్పి, నీ
ప్రాపును జేరి, సంతత
సంప్రతిభాపరిపూర్ణ నైన నీ
పూపొదరింటిలో నడుగు
మోపి కటా! విధినేమనందు నా
పాపము పండెఁ, నింకఁ బరిపా
కముగల్గునె యెన్నఁడేనియున్? 98

చ. శరణము లేమి, దైవగతి
చాలమి, నామది యాస లెల్ల ని
క్కరణిని నిష్ఫలంబు లయి
గాలికి బోవఁగ దిక్కుమాలి, దు
ర్భరతరదుర్వియోగముల
పాలయి, గాసిలుచుంటి నయ్య! నీ
వెతఁగిన నేమి యింతదుర
దృష్టగతం బిదియే సుమీ! భువిన్. 99

గీ. దాచ నేటికి నింక నోతాపసేంద్ర!
పాంథుఁడనుగాను నేనొక్క పడఁతినయ్య!
వెతలఁ గృశియింతు పై ప్రాణపతి వియోగ
భారశీలనై దౌర్భాగ్యవశతఁ దవిలి. 100

క. కొఱనోముల నోఁచితిఁ ద
ద్దురితఫలంబుగ వియోగదుస్సహదుఃఖా
తురనై యిటుఁ బలవించెదఁ
దరిఁ గానక దుర్వ్యథావిదారితమతినై. 101

చ. జననము రాకొలంబున, వి
శాలయశోవిభవుండు, వంశపా
వనచరితాంకుఁడల్ల జయ
పాలుఁడు నాజనకుండు నన్ను నే
యనుపమభాగ్యశాలి కడు
పారఁగఁగాంచెనొ నేనెఱుంగ, నే
మని వచియింతు నయ్య! వెత
మై కొఱమాలిననాచరిత్రముఁ. 02

చ. అడిగిన వెల్లఁ జేకురఁగ
నాటలఁబాటల శైశవంబునన్
గడపితి, ముద్దుముచ్చటలు
గారవ మొప్పఁగఁదండ్రి, రెం, పెం

పడరఁగ నామనోరథము
లన్నియుఁదీవెలుసాఁగసాఁగ నే
ర్పడియెను జవ్వనంబును స్వ
భావశుభప్రతిచిహ్నమోయనన్. 1

చ. తనువున యౌవనాంకురవి
తానము పుష్పితమైనదాది మో
హనసుకుమారమారలలి
తాంగుని, సారదయాంతరంగునిన్
వినుతచరిత్రసంగుని, వి
వేకపవిత్రకళానుషంగునిన్
మనమునఁగోరితొక్కని, స
మానవయస్కునిఁ సత్యవర్ధనున్. 104

ఉ. కోరినదాది సూనశరు
కోలలజేయములై యహర్నిశం
బూరక నన్నలంప, మన
మూరటఁజెందక నొక్కభంగి సం
చారముఁజేయసాఁగెఁ బలు
చాయలఁ, జిత్తనిగూఢవృత్తుల
జ్జారతి సంభవించె సహ
జప్రతిభూతఫలంబుకై వడిన్. 10

గీ. అంత నాకరగ్రహణంబు నభిలషించి,
రాకుమారులు పలువురు రాఁగడంగి
రెన్నియో కైతవంబుల నన్నుఁగన్న
యయ్యకడ కంత నరుఁబెండ్లియాడ నెంచి. 106

గీ. కాని యాపెండ్లికొడుకుల లోన నొకని
యందయిన నాదుమది నిల్వదాయె, హృదయ
వాంఛితుండైన నాదమూలాంఛనసాని
నర్పితంబౌట నట్టుల నౌనుగాదె? 107

ఉ. నాహృదయేశ్వరుండు, కరు
ణాభరణాభరణుండు, ప్రాణను
స్నేహావరవ్రతుండు, కుల
శీలవయోవిభవుండు, జ్ఞానసం
దోహసమంచితుండు, సుమ
నోజ్ఞకలాకలితుండు, నాపయిన్
సాహసమూని యీవెతల
నక్ గృశియింపఁగఁద్రోసె సంయమీ! 08

గీ. మేలిగానము లె యాతనిపాలిసొమ్ము
లతులవిద్యాప్రవీణత యతనిధనము,
భూతదయయును, సత్యంబు పుట్టినపుడె
యలవడియె, లేదు వేఱొకండతనికిలను. 109

అనురాగవివశ నయి యి
ట్లనయము నావన్నెకానియందునఁ జిత్తం
బును నిల్పి భరాలసనై
వనరి తోకానోకవికారవశసంభ్రమనై. 110

క. నిముసములు దినంబులయి, ది
నములుయుగములయి జరుగ మన మడలుచు వియో
గమున మునింగె, మనోరథ
సమధికతౌన్నత్య మెడల సాఁగెఁగడంకన్. 111

గీ. కుసుమితనవీనయౌవనోల్లసితదేహు
నాహృదయచోరు కేలంద నూహఁ సి
సదయహృదయాభిలాషలఁ గుదురుపఱచి
వనరుచుంటి నిశాంతపద్మినియుఁ బోలె. 112

గీ. హిమవ దవసానమునఁ జెలువెనయు నున్న
మారుతాగమ మీక్షించు మల్లికగతిఁ
గొసరియువ్విళు లూరుమానసమెసంగఁ
దఱినిరీక్షించుచుంటిఁ దత్ఫలముకొఱకు. 13

గీ. నొసలివ్రాతయొ! లేక నానోముఫలమొ!
గాని చేకుఱదయ్యె, నాకాంతురూపుఁ
గనులపండువుగాఁ గని యనునయోక్తిఁ
బలుకరించెడుమాత్రంపుభాగ్యమైన. 114

గీ. సిగ్గుపెంపునఁ దండ్రికిఁజెప్పనైతిఁ
జెలుల కెఱిగింపనైతి నెందులనో గాని
లోనియాసలు లోలోనె నానసాఁగె
నటఁ బరస్పరస్నేహదోహదము లేమి. 15

చ. కొలచిన వంశదేవతలు
కోరినకోరికలీయరాయె, నేఁ
దలచిన దారులెల్లను వృ
థావ్యథలై విరమించె నెమ్మదిన్
మొలచిననాసలెల్లఁ జిఱు
మోసల నెత్తక యస్తమించె, నన్
నలచిన వన్నెలాడుసువ
నాటులకేఁగె నిఁకేమి చెప్పుదున్. 6

ఉ. పూచినపూవువంటి వల
పుంబచరించెడు లేతజవ్వనం
బా చటులోగ్రదుర్గమమ
హాటవిలోపలఁ బండువెన్నెలల్
కాచినయట్లొనర్చి, కడఁ
గాననిశోకమహాబ్ధిలోన నన్
ద్రోచి, తొలంగెసంసరణ
దూరగుఁడై వితసోలి యాతఁడున్ 7

„అందనికల్పవృక్షఫల
మయ్యది యాసనపహించెదేటికో
డెందమ! వల్దు’’ టంచు మర
లింపఁగఁజూచితిఁగాని, యాకళా
నందునిపీఁడదయ్యెను మ
నంబకటా; కడుమందభాగ్యురా
లం దయివాఱునొక్కొ! సఫ
లంబుగ నాదుమనోరథంబిలన్.

ఉ. ఆననమోహనుండు; సుగు
ణాంచిత.లుఁడు; సత వర్ధనుం
డానఁగరాని మోహవివ
శాలసుఁడై, యనురాగమెంతయో
మానక నాపయిన్ నిలిపి,
మాపఁగరానివియోగదుఃస్థితిన్
నేనొడఁ గూడనంచుఁగృత
నిశ్చయుఁడై వనికేగె సంయమీ! 119

చ. పలుకులనైనఁగాని పొఱ
బాటుననైననుఁగాని నర్మవా
క్చలనమునైనఁగాని, సుము
ఖస్థితహృద్గతభ్రాంతిఁగాని నేఁ

తెలుపఁగనైతినావలపుఁ
దీపిని దెల్లముగానొకప్పుడున్
జెలిరతనాలకైన నెడ
సేయక నావెనువెంట నుండినన్. 120

క. అట్లగుట నాదుకోరికెలన్యులెవరు
నెఱుఁగఁజాలరైరి, వియోగభరితనోటఁ
దరలుచుంటిని నేనుమాత్రమె, మనోవ్య
థలకుమందులుగలవె యీధాత్రినెందు. 121

గీ. తానొకటిఁదల్ప దైవంబు దలఁచునొకటి
యనెడు లోకోక్తి సత్యమయ్యెను మునీంద్ర!
దిక్కుమాలిన నాబోటితెఱవ బ్రతికి
యేమి, భూతలంబునలేక యేమి? యనఘ! 22

ఉ. మించినకోర్కెలెల్లనుశ
మించె, వరించిననెయ్యుడున్ విస
ర్జించె, మనోజవంబులు కృ
శించె, వియోగవిషాదముల్ విజృం
భించె, నితాంతదైన్యముర
మించె, జనించెనపారశోక, మా
సించెభరమ్ము, నింకఁగడ
చెద్దు మదొక్కటె నిల్చెసంయమీ! 1

రాకొలమందుఁబుట్టి, యాను
రాగమునొక్కని యందునిల్పి, య
స్తోకవిధిప్రయుక్తి వితస్తో
లుచుఁ, బూరుషవేషధారివై
నీకుటజంబుఁజేరి, యతి
నిర్మలమై, సుపవిత్రమై, తపః
ప్రాకటమైననీసుకృత
భావముమాపితసైపు మోమునీ! 124

వలపును దలఁపును నాపయి
నిలిపి వియోగగతి కడలి నిశ్చలమతివై
తలరుచు నిందెందోయ
య్యలఘుఁడు మరణించి యుండునయ్య మహాత్మా 25

కానవాప్రాణసముని యనూనసదను
రాగమునకు మారుగ నాదు ప్రాణములను
ధారవోయుదు సమ్మోదపూరణముగ
మ్రొక్కెదను నాకు సెలవిమ్ము మునివరేణ్య!
అనిపరాఙ్ముఖియైన నవ్వనిత వచన
రచనముగియకుండఁగనె, హర్షవివశుఁడయి
పాంథవేషధారిణియగు పడఁతినచట,
రాగమతియయినాయతి కౌగలించె,

ఉ. అంతట నాశుభాంగిహృద
యంబుభయంబునఁ దల్లడిల్ల, వి
భ్రాంతమతిన్ జలీకృతకు
రంగియుఁ బోలెసమీపభూరుహా
ప్రాంతము మాఁటుకేగి హృద
యావహరోషకషాయదీధితుల్
కాంతసవారుణాధరము
కాంతులఁబంతము లాడనిట్లనెన్,. 12

చ. వనులవసించుచుంటి, నతి
భక్తిఁ దపం బొనరించుచుంటి, సా
ధుని తవృత్తినుంటిఁ, బెడ
త్రోవలఁబోవక కాయగూరలన్
దినిమనుచుంటి నంటి, కల
దే యవివేక మదంతకన్న, క
న్యనిదలంపకిట్టుల ప
రాంగనపైఁబడఁ జూడదుర్త ! 12

యి కుహనాయతీంద్రా! యిట్లొప్పునయ్యా
అబలయొక్కతె యొంటిగా నబె ననుచుఁ
దలఁపరానియకార్యంబు సలుప నెంచఁ
దగునె? కాల్చనే నీజప తపములెల్ల?